
ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శుక్రవారం 11, ఆగస్టు 2023 8 పేజీలు

## పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం



2లో..



### ఆదాయం సర్టిఫికెట్ కోసం మహిళల ఉరుకులు పరుగులు

### కిక్కిరిసిన మీసేవా కేంద్రాలు

### వేలు దండుకుంటున్న దళారులు

### గడువు పెంచాలంటున్న మహిళలు

2 లో..

# గృహలక్ష్మికి తప్పని తిప్పలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం మహిళలకు వరంగా మారిన ఆ పథకం కింద ఇల్లు దక్కించుకోవాలంటే మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 వరకు అనగా రెండు మాత్రమే మిగిలి ఉండడంతో మీసేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ పథకం కింద సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుంది. మహిళ పేరు మీద బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు ఇస్తామని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వం ఈ నెల 12 వరకే అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడంతో ఆదాయం సర్టిఫికెట్ల కోసం మీసేవా కేంద్రాలకు మహిళలు పెద్ద సంఖ్యలో బారులుతీరుతున్నారు.

2 లో..



2లో..

### బోదకాలు వ్యాధి నిర్మూలనకు తప్పకుండా

## మాత్రలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి , ప్రభాతవార్త :** జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ తప్పకుడా అల్బెండజోల్ మాత్రలు తీసుకుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామకృష్ణతో కలిసి బోనాలు వ్యాధి నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు మిగించే కార్యక్రమాన్ని ప్రారంభిచే కార్యక్రమాన్ని ప్రారంభించి మాత్రలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు అందించే అల్బెండజోల్ మాత్రలను ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా వేసుకునే విధంగా వైద్యాధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ ఒక్కరు మాత్రమే తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



2 లో..

ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఖనిజాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ జి.ప్రశాంతి

### చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం

## నిరంతర ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**బెల్లంపల్లి, ప్రభాతవార్త:** వెనుక బడ్డ కులాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ఇక ఇది నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రభుత్వం వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో జరిగిన కుల వృత్తులు చేసుకునే బీసీ లబ్దిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలిసి అందజేశారు.



2లో..

# భారీ వర్షాలతో ప్రమాదం జరిగినప్పుడు ఏయిర్‌బోర్డ్స్,లైవ్ జాకెట్స్‌తో ప్రజలను కాపాడవచ్చు

## జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డెన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. భారీ వర్షాలతో జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయినప్పుడు వారిని కాపాడేందుకు జిల్లాలో ఏయిర్‌బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్, రోప్ తీసుకురావడం జరిగింది. జిల్లాలో అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు ప్రాణహాని కలుగకుండా వారిని సులువుగా కాపాడవచ్చు అన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ చల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఏయిర్‌బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్, రోప్ వస్తువులు కొనడానికి పోలీసుశాఖ వారికి సహాయ సహకారాలు అందించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ప్రజలను మరింత సురక్షితంగా కాపాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) వెంకటేశ్వర్లు, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, పట్టణ సీఐ పురుషోత్తం, ఆర్ఐలు రమేష్,రామకృష్ణ, ఎంపివో వినోద్, ఆర్ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కొరకు విజయవాడ వెళ్లిన రాష్ట్ర టిఎంయు నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు విజవాడ బస్ హౌస్‌కు బయలుదేరారు. అక్కడ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.ద్వారక తఇరుమల రావుని కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన విధి విధానాలను ఉద్యోగుల కేటాయింపు మార్గదర్శకాలను, రూపకల్పనపై ఎండిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఎగ్జిక్యూటివ్ డైరెకట్ట్ కోటేశ్వర్‌రావుని కలిసి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అక్కడి మజ్దూర్ యూనియన్ నాయకులని కలిసి అక్కడి ఉద్యోగుల పని ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనవసరమైన మార్పులు, చేర్పులు సూచించి సమగ్ర నివేదిక తయారుచేసి యాజమాన్యానికి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమస్సా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎ.ఆర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కమలాకర్‌గౌడ్, కోశాధికారి రాఘవరెడ్డి, ముఖ్య సలహాదారులు యాదయ్య, రాష్ట్ర కార్యదర్శి నరేంధర్, కరీంనగర్ జోనల్ నాయకులు పుప్పాల శంకర్, కస్తూరి నరేంధర్ పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల




ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్‌లో గురువారం రోజు విశ్రాంతి భవనంలో టిఎజిఎస్ సమావేశం మెస్రం నాగోరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తొడసం శంభు టిఎజిఎస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ విజయోత్సవ సభను ఆదివారం రోజున జెకె ఫంక్షన్‌హాల్ విద్యానగర్ ఖానాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆదివాసుల స్థితిగతులు, విద్య, వైద్యం గురించి జాతీయ నూతన అటవీ పరిరక్షణ చట్టం గురించి నూతన విద్యావిధానం గురించి, 2006 అటవీ హక్కు చట్టం గురించి ,డబుల్‌బెడ్‌రూమ్, గృహలక్ష్మి పథకం గురించి చర్చించుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామం నుంచి ఆదివాసి పటేల్స్, దేవర్లు మహాజన్లు, మహిళలతో పాటు ప్రతీ ఒక్కరూ పార్టీలకు అతీతంగా వచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నిర్మల్ జిల్లా కమిటి తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎజిఎస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి తొడం శంభు, పుర్కా లింబారావు, ఆత్రం మోతిరాం, సీడం భీంరావు, మెస్రం నాగరాజ్, ఆత్రం భీంబాయి, పూరకలక్ష్మిబాయి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఈవీఎంలపై అవగాహన

కుంటాల, ప్రభాతవార్త :

కుంటాల మండలం దౌనెల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లపై ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈవీఎంలలో వేసిన ఓటును ప్రత్యక్షంగా ప్రజలు పరిశీలించారు. ఓటువేసే సమయంలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఎన్నికల్లో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి హైమద్, ఉప సర్పంచ్ శ్రావణ్, రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐ అడెళ్లు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సమ్మె విరమణపై వినతిపత్రం అందజేత

పెంబి, ప్రభాతవార్త :

నెల రోజులకు పైగా సాగిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను పంచాయతీ జేఏసీ పిలుపు మేరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పంచాయతీ కార్మికుల యూనియన్ పెంబి మండల అధ్యక్షులు గోదూరి మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఎంపిడివో సుధాకర్, ఏంపివో రత్నాకర్‌లకు సమ్మె విరమిస్తున్నట్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌తో పంచాయతీ జేఏసీ చర్చలు జరుపగా ప్రభుత్వం పంచాయతీ కారఇ్మకుల సమస్యలు తీర్చడంలో సానుకూలంగా ఉందని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని హామీనివ్వడంతో సమ్మెను తాత్కాలికంగా నిలిపివేసి యధావిధిగా పనిలో చేరుతున్నట్లు తెలిపారు.





నిర్మల్ వార్త

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

## నిర్మల్ జిల్లాలో మూడు స్థానాలు కైవసం చేసుకుంటాం

## డీసీసీ అద్యక్షుడు కూచాడి శ్రీహరిరావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని నూతన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ బాధ్యతలు అప్పగించిందని జిల్లాలో పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని తెలిపారు. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధినాయకులు, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీ బహుజనుల సంక్షేమానికి కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు రానున్న ఎన్నికల్లో చేపట్టబోయే మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కల్లబొల్లి మాటలు, అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు జనరంజకమైన పాలన అందిస్తామని తెలిపారు.

### శ్రీహరిరావుకు అభినందనల వెల్లువ..

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కూచాడి శ్రీహరిరావుకు ఆ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నేతలు శాలువ, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఇందులో పీసీసీ సభ్యులు సాద సుదర్శన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాజిద్ అహ్మద్‌ఖాన్, నాయకులు అర్జుమన్ అలీ, పోడెల్లి గణేష్, చిన్ను, సబాకలీం, రాకేష్, ఈటెల శ్రీనివాస్, గాజుల రవికుమార్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా విద్యార్థి నేత అంజద్ షేక్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రసిడెంట్‌గా భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు అంజద్ షేక్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బలుమూరు వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మండలస్థాయి నాయకుడు నుంచి జిల్లాస్థాయి నాయకుడిగా విద్యార్థుల పక్షాన పోరాడుతూ, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, పీజు రియంబర్స్‌మెంట్ కొరకు సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలిసిన నాయకుడిగా అనునిత్యం విద్యార్థుల పక్షాన ఉండి పోరాటంచేసిన నాయకులకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకత్వం ఎప్పుడు గుర్తిస్తుందని, ఈ సందర్భంగా ఏఐసిసి నుంచి జాతీయ బాధ్యులు జెఎన్‌యు విద్యార్థి నేత కన్నయ్య కుమార్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి అజయ్ లక్ష సారథ్యంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమిస్తున్నట్లు గాంధీభవన్ నుంచి ప్రకటన వెలువడిందని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరివు కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ బాధ్యులు శిందే ఆనంద్ పటేల్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయనపట్ల నమ్మకంతో ఇచ్చినటువంటి బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించి జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## మిద్దె రాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

ప్రముఖ ఒగ్గు కళాకారుడు మిద్దె రాములు జయంతిని పురస్కరించుకొని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు పాల్గొని మిద్దె రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను, ఒగ్గు కథలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షుడుగా సిరిపురం రమేష్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో శ్రీహనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవాసంస్థ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవా సంస్థ గౌరవ అధ్యక్షులుగా వేముల శ్రీనివాస్, వేముల విష్ణు, అధ్యక్షులుగా సిరిపురం రమేష్, ఉపాధ్యక్షులుగా కోడంశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల ప్రసాద్, కోశాధికారిగా మద్దిరాల నరేష్, సహాయ కార్యదర్శిగా అల్లె నరేష్, కార్యవర్గ సభ్యులుగా కోడం గణేష్, వేముల నగేష్, గోవింద్ నాగరాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సేవాసంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను అందరికీ చేరువయ్యేలా ముందుకు తీసుకెళ్తానని, సేవాసంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. తన అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవధూత రజనీకాంత్, మార్కండేయ నగర్ భావన ఋషి సంఘం అధ్యక్షులు కొక్కుల వేణు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పట్టణ పద్మశాలి ఉపాధ్యక్షులు కొక్కుల దేవయ్య, సేవా సంఘం నాయకులు బిల్ల కృష్ణహరి, వాసాల మధు, ధోర్నాల నరేందర్, దేవేందర్, కొక్కుల అంజయ్య, వేముల సత్యం, కొండబత్తిని సత్యం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కళాకారుల వినతి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



కళాకారులకు ఇండ్ల స్థలాలు సంఘం భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య కార్యవర్గం సభ్యులు గురువారం వినతిపత్రం అందజేశారు. స్థానిక సంగీత నిలయంలో ఎమ్మెల్యేను కలిసిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, కోశాధికారి బుర్ర శంకరయ్య, నృత్య కళానికేతన్ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, మీడియా కార్యదర్శి బొడ్డు నారాయణ, సోమినేని బాలు, కొరియోగ్రాఫర్ గంగా శ్రీకాంత్, బోయినపల్లి మండల అధ్యక్షులు మొగులోజి లక్ష్మీరాజం కార్యదర్శి బిల్లా వెంకట్, నరసయ్య, చందుర్తి అధ్యక్షుడు డొంగరి లక్ష్మీరాజం, కోనరావుపేట మండల అధ్యక్షుడు నాయిని సత్తిరెడ్డి, కాసర్ల బాల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్మడి రాజేశంగౌడ్, సిరిసిల్ల మండల అధ్యక్షులు బినవేని బాగయ్య, బొంగుని ఆంజనేయులు, వెదిర రవి, మామిళ్ల సత్తయ్య, గసికంటి చంద్రయ్య, దండు రాజమల్లయ్య, మహిళా గ్రూపు అధ్యక్షులు పడిగెల ప్రమీల, పడిగల స్వప్న, పల్లికొండ గౌతమి, 100 మంది కళాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణానికి చెందిన 25 మంది యువకులు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, మర్రిపల్లి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులైన యువత పార్టీలో చేరుతున్నారని, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు సరిగా అందడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతిఒక్కరికి మంచి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తామని గద్దెనెక్కి వారిని మోసం చేశారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, రూరల్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, నాయకులు చిలుక రమేష్, సంగ స్వామి యాదవ్, కనికరపు రాకేష్, ఎల్లాగౌడ్, సాబీర్, భూమేష్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం దరఖాస్తుల స్వీకరణ

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో స్వీకరిస్తున్న గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం దరఖాస్తుల గడువు శుక్రవారంతో ముగియనున్నట్లు కమిషనర్ జి.అన్వేష్ తెలిపారు. మధ్యాహ్నం 12గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఇట్టి అవకాశాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

## వేములవాడ మండలశాఖ గోపా అధ్యక్షులుగా దూలం సంపత్‌గౌడ్

వేములవాడ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలశాఖ గోపా (గౌడ్ అఫీసియల్స్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్) అధ్యక్షులుగా దూలం సంపత్ గౌడ్ ఎన్నికయ్యారు. వేములవాడ గాంధీనగర్‌లోని టిఎన్‌జి ఫంక్షన్




హాలక్షలో జరిగిన సమావేశంలో గోపా మండల నూతన కమిటి కోసం ఎన్నికలు నిర్వహించారు. దూలం సంపత్‌గౌడ్‌ను అద్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కైరి లింగయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దూలం సంపత్ గౌడ్‌మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా గోపా కార్యవర్గానికి గోపా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గోపా అభివృదినద కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యాక్షులు అమరగొని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అద్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, తీగల మల్లికార్జున్ గౌడ్, విక్కుర్తి లక్ష్మినారాయణ గౌడ్, పులిరాజు గౌడ్, సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌లో లోకేశ్వరం యువకుల చేరిక

లోకేశ్వరం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి ఆనంద్‌రావుపటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో యువకులు పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా వారికి ఆనంద్‌రావు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ రాష్ట్రానికి కాంగ్రెస్ సేవలు అవసరమని, సుస్థిర పాలన కాంగ్రెస్‌కి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా టౌన్ కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొయిజ్, భైంసా మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు ప్రశాంత్, మొహమ్మద్ షఫీ, బాబు, లోకేశ్వరం మండల సోషల్ మీడియా అధ్యక్షులు రాజేంధర్, విక్రమ్, రాజు,గంగాధర్ పటేల్, రాజశేఖర్, రాకేష్ పటేల్, దేవెంధర్, రమేష్, డేవిడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ...డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని భాజపా కార్యకర్తలు విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 11,12 తేదీలలో ప్రతీ గ్రామ కూడలీలలో మట్టి దీపాల ప్రదర్శన, ప్రతిజ్ఞ, ఆగస్టు 13వ తేదీన ప్రతీ గ్రామంలో ఆజాదీ కా అమృత మహోత్సవం సందర్భంగా 75 మొక్కలను నాటడం, ఆగస్టు 13,14,15 తేదీలలో ప్రతీ ఇంటిపైన, కార్యాలయంలో, గ్రామ కూడలీలో జాతీయ జెండా ఆవిష్కరణ ఆగస్టు 16 నుండి 26 వరకు ప్రతీ గ్రామం నుండి మట్టి సేరకణ చేసి ఢిల్లీకి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్రచారి, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి ఎల్ముల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు, రణ్‌వీఆర్ బిశ్వాస్, మాచర్ల శ్రీనివాస్, రాజేందర్ జంజోడ్, చేరాల శ్రీనివాస్, ముత్తు అశోక్, వలపదాసు రమేష్, తోగరు ప్రశాంత్, ఈశ్వర్‌దాస్, మొర్లే నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ పితామహుడు మిద్దె రాములు

### - మిద్దెరాములుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్

**వేములవాడ ప్రభాతవార్త:** ఒగ్గు కథ అంటే మిద్దె రాములు మిద్దె రాములు అంటే ఒగ్గు కథ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. మిద్దెరాములు 83వ జయంతిసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదిశ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన గజ్జెకట్టి కథలు చెబితే తెలంగాణ ఉర్రూతలుగిందన్నారు. ఒగ్గు కథ పితామహుడు మిద్దెరాములు నేటి కళాకారులకు చరిత్రగా నిలిచారన్నారు. ఒగ్గు కథకు అంతర్జాతీయ కీర్తిన తెచ్చి పెట్టింది మిద్దె రాములు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ స్వామి యాదవ్, పట్టణ అద్యక్షులు వెంకటస్వామి, తదితరులు పాల్గోన్నారు.

# జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కృషిచేయాలి

**.. జిల్లా విద్యాధికారి అశోక్**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త : వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడలను దిగ్విజయంగా నిర్వహించి మంచి నైపుణ్యం గల క్రీడాకారులను ఉమ్మడి జిల్లాస్థాయికి ఎంపిక చేసి జిల్లాకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకువచ్చేందుకు కృషిచేయాలని కుమ్రం భీం ఆసఫాబాద్ జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆసిఫాబాద్ జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరోనా తరువాత మొదటి సారిగా పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రీడలను నిర్వహించనున్నందున వ్యాయామ ఉపాధ్యాయులు మంచి నైపుణ్యం గల క్రీడాకానులను ఎంపిక చేసి క్రీడల్లో రాణించేందుకు కృషిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పాఠశాలల క్రీడల అధికారి సాంబశివరావు మాట్లాడుతూ త్వరలోనే ఏఏ క్రీడలు ఎక్కడ నిర్వహిస్తారో వివరాలను తెలియజేస్తామని అలాగే కొన్ని క్రీడలు, జిల్లా, ఉమ్మడి జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా నిర్వహించుటకు మన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు రావడం సంతోషకమని అన్నారు. ఈ సమావేశంలో ఏసీఈ ఉదయ్‌బాబు, పీఈటీఏ టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్, కృష్ణమూర్తి, జిల్లా క్రీడల అధికారి (టీడబ్ల్యూ) మీనారెడ్డి, సీనియర్ పీడీ విద్యాసాగర్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏలకు రిలీవింగ్ ఆర్డర్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త : వీఆర్ఏల సర్దుబాటులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే సహదేవరావు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా గురువారం ఆసిఫాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ (ఎఫ్ఏసీ) పోచయ్య వీఆర్ఏలకు రిలీవింగ్ ఆర్డర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల సర్దుబాటులో భాగంగా రెవెన్యూ శాఖ నుండి ఇతర శాఖలకు వెళ్తున్న సిబ్బంది మంచిగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వీఆర్ఏల సర్దుబాటు జీవోపై హైకోర్టు స్టే**

వీఆర్ఏల సర్దుబాటు జీవోపై గురువారం హైకోర్టు స్టే విధించింది. వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ జీవోలను న్యాయ స్థానం సస్పెండ్ చేసింది. జూలై 24కు ముందు ఉన్న జీవోల ప్రకారమే కొనసాగించాలని సూచించింది. పలువురు వీఆర్ఏల పిటిషన్లపై పరిశీలించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



# పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్లను అప్పగించిన ఈస్‌గాం పోలీసులు



**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్‌లను రికవరి చేసి సదరు వ్యక్తులకు అప్పగించినట్లు ఈస్‌గాం ఎస్ఐ రమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన త్వరగా స్పందించి సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రాక్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌లను ట్రాక్ చేసి రికవరి చేయడం జరుగుతుందని అన్నారు. ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో వేరు వేరు ఘటనల్లో పోయిన మూడు సెల్ ఫోన్‌లను రికవరి చేసి సదరు వ్యక్తులు సుకన్య, రాజేష్, రాజన్నలకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. సీఈఐఆర్ పోర్టర్ నందు నమోదు చేయుటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిమ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని, ఆ మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ తీసుకొని దగ్గరలో ఉన్న మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని అన్నారు. మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతీకంగా అభినందించారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాల్లో భాగంగా పల్లెనిద్ర

వాంకిడి, ప్రభాతవార్త : వాంకిడి మండలంలోని నవేదరి గ్రామ పంచాయతీలో గురువారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాల్లో భాగంగా టీపీసీసీ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ రాథోడ్ మాట్లాడుతూ నవేదరి గ్రామంలో ఆదివాసులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు గాజుల ప్రసాద్, ఎండి నిజాం, గడ్డల సత్తయ్య, లింగమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# దేశభక్తిని చాటడమే ఘర్ ఘర్ తిరంగా ఉద్దేశం



**ఆసిఫాబాద్, ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరు తమలోని దేశభక్తిని చాటడమే ఘర్ ఘర్ తిరంగా ఉద్దేశమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలకు సంబంధించిన 25 రూపాయలకు జాతీయ జెండా ఇవ్వనున్న నేపథ్యంలో అధికారులతో కలిసి ముచ్చటించి జెండా ఆవిశ్యకత వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంద్రాగస్టు రోజు ప్రతీ ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు. తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచిన జెండాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఫాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, గాయంగి మల్లేష్, గోపాల్ నాయక్, తపాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** బాలికలు, మహిళల రక్షణ కోసమే షీటీం పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీటీం ఇంచార్జి సునిత పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ మండలం నౌగాం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈజిటీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీటీం ఆసిఫాబాద్‌ను 8712670564 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ప్రధాన ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, వాకులా, పాఠశాల యాజమాన్యం, షీటీం సభ్యులు స్వప్న, శ్రీలతు పాల్గొన్నారు.



# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్, ప్రభాతవార్త : విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డీఈ ప్రసాద్ ఏడీఈ శ్రీనివాస్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌కో కు సంబంధించిన 132కేవి కాగజ్‌నగర్ సబ్-స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ఆసిఫాబాద్ పట్టణంలో పాటు ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి మండలాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని వారు కోరారు.

# హర్‌ఘర్ తిరంగా ఉద్దేశాన్ని చాటి చెప్పాలి

**.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



ఈనెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగాలో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో తపాలా శాఖ కాగజ్‌నగర్ సబ్ డివిజన్ అధికారి సతీష్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఈ సంధ్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగాలో భాగంగా ప్రతీ ఒక్కరు తపాలా కార్యాలయంలో 25 రూపాయలు చెల్లించి జాతీయ పతాకాన్ని తీసుకొని వారి ఇంటిపై ఎగరవేసి జాతీయ భావాన్ని చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణి చేసిన ఎంపీపీ విమలాబాయి

వాంకిడి, ప్రభాతవార్త :




శ్రీ సత్యసాయి అన్నపూర్ణట్రస్ట్ ఆధ్వర్యంలో సరఫరా చేయబడిన చీరలను గురువారం వాంకిడి ఎంపీపీ ముండే విమలాబాయి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్రస్ట్ తరపున రాగి జావా చీరాల పంపిణి చేయడం శుభపరిణామం అని అన్నారు. స్వచ్ఛత పాటిస్తూ కూరగాయలను పరిశుభ్రంగా కడిగి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. మండలంలోని పిల్లలలో రక్తహీనత అధికంగా ఉంది కావున ప్రతీ రోజు రాగిజావ విద్యార్థులకు అందించాలని పంట వంట గదులు, పాత్రలు ఎప్పటికప్పడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీపక్ ముండే, వాంకిడి మండల విద్యాధికారి రాథోడ్ మానుకుమార్, సీఆర్పిలు సందీప్, విజయబాబు, వివిధ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

**- నర్సింగ్ కళాశాల నిర్మాణానికి భూమి పూజ**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక నూతన సంస్కరణలను అమలు చేస్తోందని, వైద్య రంగానికి విశేష ప్రాధాన్యతను ఇస్తోందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని డీఎంహెచ్ఓ కార్యాలయ ఆవరణలో రూ.34కోట్ల రూపాయ నిధులతో నిర్మించనున్న నర్సింగ్ కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా కళాశాల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భూమిపూజ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కేటాయించిన నాలుగు 108 వాహనాలు, రెండు 102 వాహనాలు, రెండు పార్థివ వాహనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు డీఎంహెచ్ఓ సాధన, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ మసుద్ జన్మదిన వేడుకలు

**-విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ**

**-రోగులకు పండ్లు అందజేత**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మసుద్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులతో కలిసి కేక్‌ను కట్ చేశారు. ఈకార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు అభిమాన నేతను శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండలంలోని హర్కాపూర్ తండా గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితతంగా పుస్తకాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్ సింగ్, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా జిలానీ బేగ్, ఎంపీటీసీ సభ్యులు మడావి భీంరావు, మర్కాగూడ సర్పంచ్ కొడప భీంరావు, సామాజిక కార్యకర్త ఎండి జునైద్, భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్ వాగ్ దత్త, మాజీ సహకార సంఘం చైర్మన్ మోరే దిలీప్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాఘ్మారే కామరాజ్, దళిత సంఘాల నాయకులు భవలే సత్యానంద్, పరత్ వాగ్ సందీప్, సోన్ కాంబ్లే సూరజ్, నితేష్ పాల్గొన్నారు.



# పద్మశాలి ఆత్మగౌరవ పోస్టర్ల ఆవిష్కరణ



**బోథ్,ప్రభాతవార్త:**

మండలంలో గురువారం పద్మశాలీ మండల సంఘం ఆధ్వర్యంలో చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధ బేరి పోస్టర్ల ఆవిష్కరణ జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ చేతులు మీదుగా పోస్టర్‌లు ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సదాశివ్, పట్టణ అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**బోథ్, ప్రభాతవార్త:**

వచ్చే నెల9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ తెలిపారు. ఈసందర్భంగా గురువారం బోథ్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రాజీకి ఉన్న కేసులను అదే విధంగా ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ చేసే విధంగా న్యాయవాదులు సహకరించి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు సుభాష్, అంగద్ కేంద్రే, ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్‌కుమార్, విక్రమ్‌సింగ్, జమీర్‌ఖాన్, రాథోడ్ ప్రతిమ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**బోథ్, ప్రభాతవార్త:**



మండలంలోని సొనాల గ్రామానికి చెందిన ఉరే రాములు కొన్ని రోజుల క్రితం మరణించారు. గురువారం వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ తులశ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే చింతలబోరి గ్రామంలో ఇటీవలే మరణించిన యువకుడు కేంద్రె నితీష్ కుటుంబాన్ని కూడా పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, నక్కలవాడ సర్పంచ్, విజయ్, ఎంపీటీసీ, జుగాదిరావు, బాపురావు, ఈశ్వర్, హరీష్, సందీప్, శరత్, రోహిదాస్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఈ సహాయం ఉన్న 100కు కాల్ చేయాలి

-ఏఎస్సై బి. సురేందర్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ప్రజలకు ఈ సహాయం ఉన్న 100కు కాల్ చేయాలని ఏఎస్సై బి.సురేందర్ అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గురువారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా దేవాపూర్ గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు మోటార్ వాహనాల చట్టాల గురించి ముఖ్యంగా హెల్మెట్ ధరించడం గురించి వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ఇంటింటా చెట్లు నాటడం, వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, పోలీసు సిబ్బంది,ఏఎస్సై బి.సురేందర్, ఆర్ ప్రహ్లాద్, హెడ్ కానిస్టేబుల్ ఏ రాంరెడ్డి, మనోజ్, కానిస్టేబుల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

# బాధిత కుటుంబానికి పరామర్శ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన మాడెపు చిన్న గంగారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు జడ్పీటీసీ అనిల్ జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ జహీర్, ఉప సర్పంచ్ ఫయాజ్, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, భూషణ్, పాల శంకర్, రాములు, నవీన్, అశోక్, శ్రీకాంత్, సుభాష్‌గౌడ్, రామకృష్ణ, శేఖర్, కార్తిక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షలో కూర్చున్న యువకులకు సంఘీభావం

**బోథ్, ప్రభాతవార్త:**



మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని 25 రోజులుగా చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు గురువారం ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ దీక్షలో కూర్చున్నారు. సీటిజన్ యూత్ యువకులకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ సాధించడమే కాకుండా తరలిపోయిన కార్యాలయాలు నూతన భవన నిర్మాణాలు చేపటే వరకు దీక్షలు వీడరాదని సాధన సమితి సభ్యులకు పద్మశాలి సంఘం ఎల్లవేళల పూర్తి మద్దతుగా ఉంటుందని తెలియజేశారు. వీరితో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 108 నూతన వాహనం ప్రారంభం

**జైనథ్, ప్రభాతవార్త:**



మండలానికి చెందిన నూతన 108 వాహనాన్ని గురువారం ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్; ఈఎంఈ తిరుపతి, ఎస్‌సీ జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల వాసుల కోసం 108 వాహనాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకంగా ఉందని గ్రామస్తులు వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడంలో 108 వాహనాలు సకాలంలో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.108 వర్షాకాలంలో ఎందరో ప్రాణాలను కాపాడడం జరిగిందని, మెరుగైన సేవలు అందించడంలో కృషి చేస్తున్న 108 సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, ఏఎన్ఎం గంగాదేవి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిడుగు స్వామియాదవ్, పైలెట్ సాయికిరణ్, ఈఎం కార్తీక్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌ను సన్మానించిన బీఎస్పీ నాయకులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



తలమడుగు మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ రాజ్ మోహన్‌ను గురువారం బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర లక్ష్మణ్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం గృహలక్ష్మీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసే లాగా చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి నాయకులు పెగరల్ల అరవింద్, జువ్వక చందు, విజయ్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా ఆదేశానుసారం గురువారం రోజున భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పీక లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎంఐఎం పార్టీకి చెందిన ఫరూక్ అతని అనుచరులు హైదరాబాద్ మలక్ పేటకు చెందిన(దళిత) కుటుంబం సోలంకి విజయ్ అతని భార్యను వేధిస్తున్నారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికి ఎంఐఎం బిఆర్ఎస్ ఫ్రెండ్లీ పార్టీల మాట విని ఆ పార్టీలకు ఫ్రెండ్లీ పోలీస్‌గా మారిన ఈ పోలీసు వారు స్పందించకపోవడంతో పది రోజుల క్రితం మలక్ పేట పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయగా నిన్న మరణించడం జరిగింది. దళిత కుటుంబానికి అన్యాయం జరిగిందని పరామర్శించడానికి వెళ్లిన దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషీను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. మరణించిన విజయ్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్, సీనియర్ నాయకులు రేవెల్లి రాజలింగు, నాయకులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజేషన్ చేయాలని ఏఎన్ఎంల నిరసన



నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గురువారం నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ, కరోనా కష్టకాలంలో కూడా విధులు నిర్వహించి మమ్ములను రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. అంతేకాకుండా కొంత మందికి రెగ్యులర్‌గా వేతనాలు రావడం లేదన్నారు. అందరిని పర్మినెంట్ చేసి సక్రమంగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సరోజ, స్వాతి, త్రివేణి, వినోద, రమ,రజిత, సునంద, కవిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలి

### బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు



మంచిర్యాల, ప్రభాతవార్త

ఎంతో కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాదిమంది అభ్యర్థులకుఒకే నెలలో జేఎల్, గురుకుల తదితర పరీక్షలు ఉండటం, అన్ని పరీక్షలు నెలన్నర సమయంలో నిర్వహించడం వల్ల అభ్యర్థులు మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారు. అంతేగాక గ్రూప్-2 కొత్త సిలబస్‌ను చేర్చడంతో అభ్యర్థుల ప్రిపరేషన్‌కు సమయం సరిపోదు. గతంలో పేపర్ లీకేజీ కారణంగా రెండు, మూడు నెలలు అభ్యర్థులందరూ మానసిక ఒత్తిడిలోనై చదువుకు దూరమయ్యారు. టిఎస్‌పిఎస్ బోర్డు నోటిఫికేషన్లు, పరీక్షల, నియామాలను తప్పుల తడక మార్చి ప్రతిసారి నిరుద్యోగుల, అభ్యర్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. లక్షలామంది నిరుద్యోగ అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్-2 పరీక్షను 3నెలల సమయం ఇచ్చి తరువాత పరీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్రముఖ్యమంత్రి వెంటనే స్పందిచి, వాయిదా నిర్ణయం ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో అభ్యర్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ఉద్యమాలు, నిరసనలతో పాటు సెక్రటేరియట్, ప్రగతిభవన్‌ని ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## చెన్నూర్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షునిగా తుంగపిండి రమేష్



మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మందమర్రి చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షునిగా తుంగపిండి రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు ఎం.వి గుణ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన



జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున జన్నారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను అందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు.జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ ఏఎన్ఎంలందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరిని ప్రభుత్వ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ వేసిన నోటిఫికేషన్ కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లహన్ భాయ్, మాధవి, కల్పన, రాజేశ్వరి, సౌభాగ్య, వసంత, దేవమ్మ, పద్మ, స్రవంతి, ప్రియాంక పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పోరాటానికి బిజెపి మద్దతు



బెల్లంపల్లి, ప్రభాతవార్త

వైద్య శాఖలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా చేపట్టిన పోరాగానికి బిజెపి బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు గురువారం బెల్లంపల్లి మండలంలోని తాళ్ళగురిజాల పీహెచ్‌సిలో కాంట్రాక్ట్ ఏఎనఎంలు చేస్తున్న దీక్ష శిబిరాన్ని బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను బాగు చేసే పనులు చేస్తున్న ఏఎన్ఎంలను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్, నాయకులు ఎరుకల శ్రీనివాస రావు, సబ్బని రాజనర్సు, బాసబోయిన యుగేందర్, జుమ్మిడి వెంకటేష్, బండారి అశోక్, మేకల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

### - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి



ఆదిలాబాద్, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా సీసీఎస్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ఈ చంద్రమౌళి గత సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ కాగా ఏర్పడిన ఖాళీ స్థానంలో డి సాయినాథ్ సీసీఎస్ ఇన్స్‌పెక్టర్‌గా చేరారు. ఈసందర్భంగా స్థానిక ఎస్పీ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి డిదయ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ నూతన తహసీల్దార్‌గా శ్రీపాల్‌రెడ్డి



కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండల నూతన తహసీల్దార్‌గా శ్రీపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా పనిచేసిన మునావర్ షరీఫ్‌ను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అటాచ్‌చే చేయడంతో బెజ్జూర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. నిరంతర పర్యవేక్షణ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విధులు బాధ్యతగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## ఈనెల 13న కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టెట్‌నమూనా పరీక్ష

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 13 ఆదివారం రోజున టెట్ నమూనా పరీక్ష నిర్వహించనున్నట్లు ట్రస్టు ప్రతినిధులు పూర్ణచందర్‌రావు, రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలోని ఆరె సంఘం కమ్యూనిటి హాల్‌లో ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు టెట్ నమూనా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించి నిరుఖుల ఆధ్వర్యంలో నమూనా ప్రశ్నా పత్రాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. అర్హులైన వారు పరీక్షకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వివరాల కోసం 9440552821,8328091683 సంప్రదించాలని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కడెం, ప్రభాతవార్త :

బోధకాలు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివకుమార్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం, మద్దిపడగ, గంగాపూర్, మాసాయిపేట్ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధకాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అందరికీ బోధకాల వ్యాధి నిర్మూలన మాత్రలు అందజేస్తున్నామన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్‌వైజర్ గోపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ అందరి భద్రతే మా లక్ష్యం

**-ప్రయాణికుల, మహిళ భద్రత కొరకు" అభయ అప్లికేషన్"**
**-కమిషనరేట్ పరిధిలోని 1000 ఆటోలకు యూనిక్ నెంబర్**
**-రామగుండం సిపి రెమా రాజేశ్వరి**





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పారిశ్రామిక ప్రాంతం రోజు రోజుకు అభివృద్ది చెందుతూ కొత్త కొత్త కళాశాలలు, స్కూల్స్, పరిశ్రయలు, కంపెనీల ఏర్పాటుతో జనాభా సంఖ్య పెరుగుతూ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఎకుక్వ మంది మహిళలు, ఉద్యోగం చేసేవారు, గృహిణిలు తమ తమ అవసరాలను, పనుల కోసం ఎక్కువగా ఆటోలలో ప్రయాణం చేస్తుంటారు. కావున శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా మహిళల రక్షణకై రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో మహిళలకు అత్యవసర సమయాల్లో, రాత్రి పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లలో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికను ఉపయోగిస్తూ 'మీ భద్రతే మా లక్ష్యం' అనే నినాదంతో " అభయ(సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో అభయ్ యాప్ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చని, ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వాహనాలకు క్యూ ఆర్తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అని తెలిపారు. ఆటోలకు క్యూఆర్ కోడ్తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని సీపీ అన్నారు. మహిళల ఏ సమయంలోనైనా సురక్షితంగా ప్రయాణించేందుకు ఆటో డ్రైవర్లు తప్పుదోవ పట్టించిన, మార్గం మళ్లించిన అసభ్యంగా ప్రవర్తించిన, మద్యం తాగి వాహనం నడిపిన నిబంధన విరుద్దంగా ఎక్కువ మందిని ఎక్కించుకున్న, రాష్ డ్రైవింగ్ చేసినట్లు అనిపించిన వెంటనే మీ మొబైల్ ఫోన్లో అభయ్ అప్లికేషన్ ఓపెన్ చేసి ఆయా వాహనాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ ని స్కాన్ చేయాలి. వెంటనే మీరు ప్రయాణిస్తున్న వాహనం యొక్క లైవ్ లోకేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్కి చెరుతుంది. వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై వాహనాన్ని ట్రేస్ చేసి దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పడతారు. ఇలా జరగబోయే నేరాలను కట్టడి చేయడంలో ఈ అప్లికేషన్స్ కీలంకంగా పనిచేస్తుంది. ఇట్టి ఆధునిక సాంకేతిక క్యూఆర్ కోడ్ ఉండడం వల్ల డ్రైవర్లు తప్పు చేసేందుకు సైతం భయపడతారు అదేవిధంగా ప్రయాణికులకు సైతం సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామనే నమ్మకం కలుగుతుందన్నారు. ఈ యాప్ ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల,మహిళల భద్రత విషయంలో కీలకమైన క్యూఆర్ కోడ్ను ఆటోవాలాలు పక్కాగా వినియోగించేలా చర్యల్ని తీసుకోవడం జరుగుతుంది. ఆటో నంబరుతో పాటు వాహన చోదకుడికి సంబంధించిన పూర్తి వివరాలను అనుసంధానించిన క్యూఆర్ కోడ్నుఅందజేయడం జరిగింది. ఆటోవాలాలు వాటిని తమ సీటు వెనుక భాగంలో ప్రయాణిస్తున్న వారికి కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సీపీ సూచనలు చేశారు.

**-క్యూఆర్ కోడ్/యూనిక్ నెంబర్ ఇవ్వడం వలన కలిగే ఉపయోగాలు....**

1.క్యూ ఆర్ కోడ్(క్విక్ రెస్పాన్స్) విధానంలో ఆటో యజమాని/డ్రైవర్కి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి.

2.ఆ వాహనం మొక్క పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్కి కమాండ్ కంట్రోల్ రూమ్కి అనుసంధానం చేయబడి ఉంటాయి.

3. ఆటోలో డ్రైవర్కి వెనుక భాగంలో క్యూఆర్ కోడ్/ యూనిక్ నెంబర్ బోర్డు అమర్చడం జరుగుతుంది. స్మార్ట్ ఫోన్ ఉన్న వారు క్యూఆర్ కోడ్ స్కానర్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలి. వాహనం ఎక్కే ముందు ప్రయాణికులు డిజిటల్ బోర్డు క్యూఆర్ కోడ్నుప్ స్కాన్ చేయగానే ఆటో యజమాని/డ్రైవర్ వివరాలు రావడం జరుగుతుంది.

4. ఇందులో అత్యవసర కాల్/టెక్స్ట్ మేసేజ్ పంపడం, ట్రేస్ పై లోకేషన్, ఎమర్జెన్సీ కంప్లైంట్, రేటింగ్ అంశాలు ఉంటాయి.

5. ప్రయాణికులకు ఆపద సంభవిస్తుంది అనుకేనే సమయంలో కాల్ చేస్తే కమాండ్ కంట్రోల్ రూమ్కి స్థానిక పోలీస్ స్టేషన్కి వారి లైవ్ లొకేషన్ సమాచారం వెళుతుంది.

6.వెంటనే స్థానిక పోలీసులు అప్రమత్తమై ఆపదలో ఉన్న వారిని రక్షించడం జరుగుతుంది.

7. మద్యం సేవించి వాహనం నడిపిన, రాష్ డ్రైవింగ్ చేసిన, ప్రయాణికులతో దురుసుగా, అసభ్యకరంగా ప్రవర్తించిన, సెల్ ఫోన్ డ్రైవింగ్, స్మోకింగ్ చేస్తూ వాహనం నడిపిన రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేసిన, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొనిన, అనుమానస్పదంగా వ్యవహరించిన ఆకతాయి డ్రైవర్ల ఆటకట్టించవచ్చును.

8.ప్రయాణికులు వారి వస్తువులు వాహనంలో మరిచిపోయి ఈ విధానం ద్వారా సులభంగా తెలుసుకోవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపిఎస్., మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ ఏఆర్ రియజ్ హుల్ హక్, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావు, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, జైపూర్ ఏసీపీ మోహన్, బెల్లంపల్లి ఏసీపి సదయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎస్సిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఈవో నాగమణి, ఏఆర్ ఏసిపిలు సుందర్ రావు, మల్లికార్జున్ , ఇన్సపెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, సీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి

**-ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్**
**-ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ప్రారంభం**



**నస్పూర్, ప్రభాతవార్త**

అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు తరిమి కొట్టాలని ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం నస్పూర్లో ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ కార్యాలయాన్ని దిడ్డి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. ఢిల్లీ మాదిరి సంక్షేమ పథకాలు తెలంగాణలో రావాలంటే రాబోయే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆప్ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్ర ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ నయీమ్ పాషాలు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసి, అధికారం దిశగా ముందుకు సాగుతామని, జిల్లా సమస్యలపై అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు మాజిద్, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు, యూత్ వింగ్ అధ్యక్షులు రణధీర్ సింగ్, ఇసవైఎస్ఎస్ అధ్యక్షులు సురేష్ బాబు, స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ పరిక్షన్, ముషిరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ రాకేష్, కొంటు రాజేందర్, శ్రీనివాస్, తిరుపతి, సంతోష్, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన విస్తరణ అధికారులను రెన్యూవల్ చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**జన్నారం, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా ఉద్యానవన విస్తరణ అధికారులను రెన్యూవల్ చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి డిమాండ్ చేసింది. జన్నారం మండల కన్వీనర్ కానిగంటి లక్ష్మణ్ వర్మ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి క్షేత్రస్థాయిలో రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పిస్తూ రాష్ట్రంలో పండ్ల తోటలు, కూరగాయాల సాగు చేయడంలో ఉద్యాన విస్తరణ అధికారుల సూచనలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. గత మూడు సంవత్సరాల నుండి క్షేత్రస్థాయిలో రైతులు ఉద్యాన పంటలను సాగు చేయడానికి సలహాలు, సూచనలు చేయడానికి మండల స్థాయి అధికారులు లేకపోవడం వలన రైతులు కూరగాయల పంటల వైపు మొగ్గు చూపడం లేదు. గత కొన్ని రోజుల నుండి రాష్ట్రంలో కూరగాయల రేట్లు కూరగాయల కొరత విపరీతంగా పెరిగింది. దీనికి ప్రధాన కారణం రైతులు కూరగాయాలను సాగు చేయడం చాలా మంది మానేస్తున్నారు. కావున మళ్లీ క్షేత్రస్థాయిలో ఉద్యాన విస్తరణ అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకొని రాష్ట్రంలో పండ్ల తోటలు కూరగాయల తోటలు సాగుకు నాంది పలకాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కోరుకుంటుంది. 15 సంవత్సరాల నుండి ఉద్యానవన శాఖలో విధులు నిర్వహిస్తున్న కరోన సమయంలో బడ్జెట్ కారణంగా ఈ స్కీమును రెన్యూవల్ చేయకపోవడం వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది ఉద్యానవన విస్తరణ అధికారులు రోడ్డున పడ్డారు. కావున వీరిని తిరిగి విధుల్లోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యానవన పంటల పెంపుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# సమస్యలు పరిష్కరించాలని నిరసన

**నస్పూర్, ప్రభాతవార్త**



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు 500 మంది ఆశా వర్కర్లు కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి డీఎం అండ్ హెచ్వో కు మెమోరాండం అందించి మాట్లాడుతూ, ఆశాలకు ఫిక్స్డ్ సాలరీ ఇవ్వాలని, అర్హతలు ఉన్న వారికి ఏఎన్ఎంగా ప్రమోషన్ కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెండింగ్ పిఆర్సీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశలు విజయ, వాణి, సంధ్యరాణి, మంజుల, శ్రీలత, పద్మపాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**నస్పూర్, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ మోతిలాల్కు మెమోరండం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయవద్దని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు ఎస్ఐపిఎఫ్ గ్రావిటీతో సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీములు ప్రవేశపెట్టాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయింపు పెంచి ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్లపై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని తగ్గించి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఎక్కువ ధరలు ఉన్న నిత్యవసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసి నుంచి మేకల దాసు, ముస్కె సమ్మయ్య, సరస్వతి, దొడ్డిపట్ల రవీందర్, సత్యనారాయణ, సిఐటియూ నుంచి దుంపల రంజిత్, ప్రకాష్, భాగ్యరాజ్, దూలం శ్రీనివాస్, ఐఎఫ్టీయూ నుంచి మేకల రాములు, బ్రహ్మానందం, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు.